కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 27, మే 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నదే

# సీఎం కేసీఆర్ సంకల్పం

### ఇండ్ల పట్టాల పంపిణీ అనంతరం కేసీఆర్‌ను కలిపే బాధ్యత మాదే

- ఏ సమస్య వచ్చినా జర్నలిస్టులకు అండగా ఉంటా..
- రాజ్యసభ సభ్యునిగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) అభినందన సభలో ఎంపీ వద్దిరాజు

ఖమ్మం, మే 26, కెరటం న్యూస్

రాష్ట్రంలో సుమారు 14వేల మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి రవి) అన్నారు. రాజ్యసభ సభ్యునిగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీ వద్ది రాజు రవిచంద్ర నివాసం వద్ద ఏర్పాటు చేసిన జర్నలిస్టుల ఆత్మీయ అభినందన సభలో ఎంపీ వద్దిరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించా రు. ఖమ్మంలో జనవరి 18న బిఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ బహిరంగ సభ ఒక ప్రభంజనం అని, ఆ సభలో ముఖ్య మంత్రి కేసీఆర్ ఖమ్మం జర్నలిస్టులకు వరాలు కురిపిస్తూ ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని ప్రకటించడం, వాటికి సంబం ధించి విధివిధానాలు అమలు జరుగుతున్నా





యని అన్నారు. త్వరలోనే ఖమ్మం జర్నలిస్టులకు ఇండ్ల పట్టాల పంపి ణీ జరుగుతుందని అన్నారు. త్వరలోనే జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఖమ్మం జర్నలిస్టులం దరినీ హైదరాబాదు తీసుకుని వెళ్లి కెసిఆర్ తో మాట్లాడించి ఆయనకు కృతజ్ఞత తెలియజేసే బాధ్యత తాము తీసుకుంటామని తెలిపారు. ఖమ్మం జర్న లిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే అంశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కు, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ లను కలిసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం గురించి వారు దృష్టికి తీసుకు వెళ్లానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మాట ఇచ్చాడంటే అవి పరిష్కారం పొందుతాయ న్నారు. ఖమ్మం జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. జర్నలిస్టులు లేనిదే ఒక రాజకీయ నాయకునిగా ఎదిగే పరిస్థితి లేదని, నేను ఈ స్థాయికి రావడానికి సామాజిక సేవ కార్యక్ర మాలతో పాటు జర్నలిస్టుల సహకారం మరువలేనిదని అన్నారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజ (టీజే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా నేనున్నానని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముందుకు వచ్చి అనేక సందర్భాల్లో జర్నలిస్టులను ఆదుకున్న మనసున్న మారాజు అని అన్నారు. కరోనా విపత్కర పరిస్థితులలో జర్నలిస్టులందరికీ నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందజేసి ఆదుకున్నాడని, ఏ ఆపద వచ్చినా, అనారోగ్య సమస్యలు వచ్చినా ఆర్థికంగా సాయం చేసి అండగా నిలిచారని వద్దిరాజును అభినందిం చారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల ఆశీస్సులు ఆయనకు మెండుగా ఉన్నాయని, ఆయన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరిం చాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు లు ఎంపీ వద్దిరాజు రవిచంద్రను శాలువాలు కప్పి పూల బొకేలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, టీఎస్ చక్రవర్తి, టెంజూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి రామకృష్ణ, శెట్టి రజనీకాంత్, వనం నాగయ్య, విజేత, రాజేంద్రప్రసాద్, టెంజూ జిల్లా సహాయ కార్యదర్శి జానీపాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, టెంజు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, వీడియో జర్నలిస్ట్ అధ్యక్షులు నాగరాజు, ఫోటో జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు సాక్షి రాజు, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరావు, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, రోజా, భారతి, సంతోష్, ముత్యాల కోటేశ్వరావు, బండి కుమార్, మోహన్, గణేష్, కృష్ణారావు, ఖాసిం, అంతోటి శ్రీనివాస్, వేణు, యాదగిరి, వేల్పుల నాగేశ్వరావు, పురుషోత్తం, సంపత్, ఉపేందర్, ఆర్కే శ్రీనివాస్, జీవన్ రెడ్డి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# మీ సంకల్పానికి జేజేలు..

## ఫలించిన మంత్రి పువ్వాడ కృషి

- ఖమ్మం జిల్లాకు జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి స్థలం కేటాయిస్తూ జీవో జారీ
- క్యాబినెట్ తీర్మానం చేసిన వారం రోజుల్లో జీవో సాధించిన మంత్రి పువ్వాడకి టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) తరఫున అభినందనలు, కృతజ్ఞతలు
- త్వరలో సాకారం కాబోతున్న జర్నలిస్టుల సొంత ఇంటి కల..
- సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ, జిల్లా ప్రజా ప్రతినిధులందరికీ టీయుడబ్ల్యూజే (టీజేఎఫ్) కృతజ్ఞతలు..




GOVERNMENT OF TELANGANA
ABSTRACT

IRRIGATION & CAD (LA) DEPARTMENT

ORDER:

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా జర్నలిస్టుల చిరకాల కల నెరవేరబోతుంది. ఇళ్ల స్థలాల పంపిణీకి నడుం బిగించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అలుపెరుగని పోరాటం చేసి పోయిన వారం క్యాబినెట్ తీర్మానం చేయించారు. సరిగ్గా వారం రోజులు తిరగకముందే జీవో తీసుకొచ్చారు. ఖమ్మంలో ఏర్పాటైన కెసిఆర్ హౌసింగ్ సొసైటీకి 23 ఎకరాల స్థలాన్ని బదలాయిస్తూ ప్రభుత్వం జీవో ఇవ్వడాన్ని టీజేఎఫ్ స్వాగతిస్తోంది. అనునిత్యం జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారిని, ఇతర ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులను టీజేఎఫ్ మనస్ఫూర్తిగా అభినందిస్తోంది. క్యాబినెట్ ను ఒప్పించడం అంతే స్పీడుగా, ప్రభుత్వం నుంచి జీవో రాబట్టడం అనేది జర్నలిస్టులు సాధించిన ఒక గొప్ప విజయం గా నిలిచిపోతుంది. రెండు దశాబ్దాల నిరీక్షణకు తరలించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు టీ జే ఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ మరొకసారి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతోంది..

ప్రతి జర్నలిస్టు సోదరుడు సంయమనం పాటించి సీనియారిటీ ప్రకారం సభ్యత్వం పొంది ఇంటి స్థలం దక్కించుకోవాలని టీజేఎఫ్ పిలుపునిస్తోంది. ఇట్టి కార్యక్రమంలో ఒక ట్రేడ్ యూనియన్ గా టీజేఎఫ్ తన వంతు పాత్రను పోషిస్తుంది. అర్హులైన ప్రతి జర్నలిస్టు సోదరుడికి ఇంటి స్థలం దక్కేలాగా టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) అండగా ఉంటుంది . నోటి దాకా వచ్చిన ముద్దను కాపాడుకుందాం. విచక్షణ కలిగిన జర్నలిస్టులుగా టిజేఎఫ్ అండతో మన జర్నలిస్ట్ సోదరులంతా ఇంటి యజమాని కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఈ బృహత్తర కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారికి టీజేఎఫ్ చేదోడు వాదోడుగా నడుస్తుందని ప్రకటిస్తున్నాము. మాట తప్పని, మడమ తిప్పని నాయకులు కలిగిన మన యూనియన్, జర్నలిస్టుల పక్షాన పోరాడుతుందని మరోసారి మీకు హామీ ఇస్తున్నాం.



## దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు పటిష్ట కార్యాచరణ

**ఖమ్మం, కెరటం న్యూస్**

దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు పటిష్ట కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవాలను 21 రోజులపాటు నిర్వహించుటకు నిర్ణయించిందని, రోజువారి కార్యక్రమాలు సూచించిందని అన్నారు. హరితహారం కార్యక్రమం పెద్దఎత్తున చేపట్టాలని, ప్లాంటేషన్ స్థలాలను గుర్తించి, ప్లాంటేషన్ ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోడు పట్టాలను సిద్ధం చేయాలన్నారు. వచ్చే నెల 24 నుండి పట్టాల పంపిణీ చేపట్టనున్నట్లు, ఆర్వోఎఫ్ఆర్ భూములకు రైతుబంధు ఇవ్వాలని, వ్యవసాయ అధికారులు రైతుబంధు మంజూరుకు కావాల్సిన పత్రాలను పొందాలని ఆయన తెలిపారు. జీవో 59 క్రింద ఇప్పటికి 300 మందికి టైటిల్ ఇచ్చినట్లు, వారిలో ఎంత మందికి బ్యాంక్ రుణాలు పొందారో వివరాలు సమర్పించాలన్నారు. పంపిణీకి వున్న ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీకి ప్రతిపాదనలు చేయాలన్నారు. దళితబంధు రెండో విడత యూనిట్ల మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 7 శాఖల్లో 348 మంది ఎన్ఎంఆర్ సిబ్బంది పనిచేస్తున్నట్లు, వారికి కార్పొరేషన్ పరిధిలో రూ. 499, మునిసిపల్, నాన్ మునిసిపల్ పరిధిలో రూ. 451, ఏజెన్సీ పరిధిలో రూ. 723 లు దినసరి భత్యం చెల్లిస్తున్నట్లు, ద్రవ్యోల్బణం దృష్ట్యా 20 శాతం వేతనం పెంపుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్వో ఆర్. శిరీష, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కృష్ణా నాయక్, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, సిపిఓ శ్రీనివాస్, ఇడి ఎస్సి కార్పొరేషన్ శ్రీనివాసరావు, ఎఫ్డివో బాబు, అధికారులు పాల్గొన్నారు.

# ముదిగొండ మండలంలో పర్యటించిన నామా, వద్దిరాజు, లింగాల

### పలు కుటుంబాలను పరామర్శించిన ప్రజాప్రతినిధులు. గందసిరి గ్రామంలో గురూజీ రచ్చబండ కార్యక్రమం

**ముదిగొండ, కెరటం న్యూస్**

మధిర నియోజకవర్గం, ముదిగొండ మండలంలో శుక్రవారం బీఆర్ఎస్ లోక్ సభ పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు విస్తృతంగా పర్యటించారు అందులో భాగంగా ముందుగా మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఎస్ డీ ఎఫ్ నిధులు రూ. 10 లక్షల రూపాయల తో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ పనులకు మరియు ఎంపీ నామ నిధులు రూ. 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఎన్ ఎస్ పీ కాలువ మీద కల్వర్టు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు అక్కడ నుండి సువర్ణపురం గ్రామానికి చేరుకొని గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అమరబోయిన వీరబాబు నివాసంలో ఏర్పాటు చేసిన పార్టీ యూత్ సమావేశంలో పాల్గొన్నారు అనంతరం అదే గ్రామంలో పార్టీ నాయకులు తోట ధర్మ నివాసానికి వెళ్లి వారి కుమారుడిని పరామర్శించారు అనంతరం అక్కడ నుండి వనంవారి కృష్ణాపురం గ్రామానికి చేరుకొని గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న నీరుకొండ సతీష్ ను మరియు వట్టే వీరయ్య లను వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు అలానే నాగేశ్వరరావు మనవరాలి బరాశాల కార్యక్రమంలో పాల్గొని చిన్నారి ని ఆశీర్వదించారు అలానే గ్రామంలో ఇటీవల మరణించిన వేము కోటయ్య ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అక్కడ నుండి గంధసిరి గ్రామానికి చేరుకున్న వారికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి భారీ ర్యాలీ నిర్వహించారు ర్యాలీగా వెళ్లి గురూజీ పస్తం సహదేవ రాజు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రచ్చబండ (బెడ) బుడ్గ జంగం ప్రస్థానం ను ప్రారంభించారు అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన పార్టీ సభలో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# గృహలక్ష్మి పథకం కింద 5 లక్షలు మంజూరీ చేయాలి

### సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి డిమాండ్

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

నిరుపేదలైన లబ్ధిదారులకు ప్రభుత్వం నూతనంగా చేపట్టిన గృహలక్ష్మీ పథకం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని చెరువుమాదారం గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) ప్రతినిధి బృందానికి నిరుపేద లబ్ధిదారులైన మల్లెల సావిత్రమ్మ, ఎర్ర వెంకటలక్ష్మి, మల్లెల వెంకటాచారి, నేర్నగంటి ఈశ్వరమ్మ, నందిగామ సుగుణ వంటి అనేక మంది ఇల్లు లేని నిరుపేదలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై గోడు వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా కె.వి రామిరెడ్డి మాట్లాడుతూ గత నలభై ఏళ్లకు పైగా తాము నిర్మించుకున్న ఇల్లు శిధిలావస్థకు చేరుకోవడంతో ఆ ఇంటిలో నివాసం ఉండాలంటే



ఎప్పుడు కూలుతుందేమోనని భయంతో బిక్కుబిక్కుమంటూ రోజులు వెళ్ళదీస్తున్నామని నిరుపేద లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. కూలికి పోతేనే పూట గడవడం భారంగా మారిన ఈ పరిస్థితుల్లో తల దాచుకునేందుకు సరైన ఇల్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇంకా అనేక కుటుంబాలలో కొడుకులకు పెళ్లిళ్లు కావడం, పుట్టిన పిల్లలతో కుటుంబాలు పెరగడంతో ఒకే ఇంట్లో అన్ని కుటుంబాలు నివాసం ఉండలేక అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరుతో కేవలం 18 మందికి మాత్రమే ఇల్లు పంపిణీ చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. ఇంకా గ్రామంలో వందలాదిమంది నిరుపేదలు ఇల్లు లేక, అద్దె ఇళ్లలో ఉండలేక, పెరిగిన కుటుంబాలు ఒకే ఇంట్లో సర్దుకోలేక, ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక స్తోమత లేక అనేక కుటుంబాలు రోజు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. ఒక ప్రక్క ఇల్లు లేకపోవడం ప్రధాన సమస్యగా ఉండగా ఇంకా అనేక సమస్యలు ప్రజలను తీవ్రంగా వేధిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో నిరుపేదలైన లబ్ధిదారులు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించుకోవడానికి పెరిగిన సిమెంటు, స్టీలు, ఇతర గృహ నిర్మాణ సంబంధిత వస్తువుల ధరల పెరుగుదలకు అనుగుణంగా "గృహలక్ష్మి" పథకం కింద ఐదు లక్షల రూపాయలు మంజూరీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి "గృహలక్ష్మి" పథకం విధి విధానాలను ప్రభుత్వం తక్షణమే ప్రకటించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు యరదేశి నరసింహారావు, బీరెడ్డి యాకయ్య, పాలకుర్తి స్వామి, నూకతోటి లక్ష్మయ్య, తిరపయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్



ఖమ్మం నగరంలోని సుందరయ్య భవన్లో ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ జూన్ 3 నుండి 7 వరకు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఖమ్మం నగరంలో నిర్వహిస్తున్నామని ఈ క్లాసులకు రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయబడిన ప్రతినిధులు 500 మంది ఐదు రోజులపాటు క్లాసుల్లో పాల్గొంటారని ఈ క్లాసులలో భవిష్యత్తు విద్యారంగం సమస్యల పరిష్కారం బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విద్యా విధానం విద్యా వ్యవస్థ యొక్క స్థితిగతులు వీటన్నింటి పైన చర్చించడం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నూతన విద్యా సంవత్సరంలో తీసుకోవాల్సిన ప్రణాళికల పైన చర్చిస్తామని తెలియజేశారు ఈ యొక్క క్లాసులను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు బొంతు రాంబాబు గారు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ సహాయ కార్యదర్శి సుధాకర్ ఖమ్మం నగర కన్వీనర్ తరుణ్ జిల్లా కమిటీ సభ్యులు సాయి వెంకటేష్ నాయకుడు సతీష్ ఉమేష్ సాయి వీరేందర్ ఉపేందర్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగులను నిలువునా మోసం చేసిన బిజెపి నిరుద్యోగ మార్చ్ చేయటం సిగ్గుచేటు

### సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వ రరావు

ఖమ్మం, 26 మే, కెరటం న్యూస్

తాము అధికారంలోకి వస్తే ఏటా 2 కోట్ల ఉద్యోగాలు యిస్తామని చెప్పి యువకులను నమ్మించి ఓట్లు పొంది కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని నిరుద్యోగులందరిని నిలువునా మోసం చేసింన్నారు. "నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు" అన్న చందంగా మే 27న ఖమ్మంలో నిరుద్యోగ మార్చ్ చేయటం విడ్డూరంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. నరేంద్ర మోడీ%--%బిజెపి యిచ్చిన వాగ్దానం ప్రకారం దేశంలోని యువకులకు 18 కోట్ల ఉద్యోగాలు వచ్చి ఉండాలన్నారు. ఎన్ని కోట్లు యిచ్చారో చెప్పగలరా అని సవాల్ చేశారు. 18 కోట్ల ఉద్యోగాలు యివ్వకపోగా, దేశంలో ఖాళీ అయిన 40 లక్షల ఉద్యోగాలను కూడా భర్తీ చేయని అసమర్ధ ప్రభుత వ్యమన్నారు. చివరికి దేశ రక్షణ కోసం పనిచేయాల్సిన సైనిక ఉద్యోగాలను కూడా అగ్నిపథ్ పేరుతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల స్థాయికి దిగజార్చింది అన్నారు. రాష్టంలో బిజెపికి నిరుద్యోగులపై ప్రేమ కంటే అబద్దాలు %--%అసత్యాలతో అధికారంలోకి రావటమే లక్ష్యంగా విద్వేషాలు రెచ్చగొడుతోందన్నారు. నిరుద్యోగులు ఎవరూ బిజెపిని నమ్మరని ఖమ్మం జిల్లాలో మతతత్వ కుట్రలు, కుయుక్తులు చెల్లవన్నారు. ముందు మీరు 9 సం.ల క్రితం యిచ్చిన హామీలను అమలు చేయాలని నరేంద్ర మోడీని అడిగే ధైర్యముందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బిజెపి నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌లలో నిరుద్యోగులు ఎవరూ లేరన్నారు. బిజెపి కార్యకర్తలు లేదా డబ్బులిచ్చి తెచ్చే కూలీలు మాత్రమేనన్నారు. రాబోయే అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలలో బిజెపిని తరిమికొట్టటానికి నిరుద్యోగులు సమాయత్త మవుతున్నారని ఆయన హెచ్చరించారు.



## ఉపాధి పనులు 200 రోజులు కల్పించాలి

### పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

### వ్యకాస జిల్లా కార్యదర్శి పొన్నం డిమాండ్

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

ఉపాధి కార్మికులకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని,పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో శుక్రవారం వ్యకాస ఖమ్మం రూరల్ మండల విస్తృత సమావేశం పొన్నెకంటి సంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పొన్నం మాట్లాడుతూ ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సంఘం ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయాలు ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్,వ్యకాస రాష్ట్ర నాయకులు యర్రా శ్రీనివాసరావులు మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు. జింక బాలరాజు, శానం వీరబాబు, తిరపయ్య, యాదగిరి, గుర్రం ఉపేందర్, చెరుకూరి మురళీకృష్ణ, మల్లికార్జున్, లింగయ్య పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యకు బాటలు వెయ్యండి



### కిడ్స్ క్లబ్ ప్లే జోన్ ను ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర.

ఖమ్మం బ్యూరో, మే 26, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన కిడ్స్ క్లబ్ ప్లే జోన్ ను శుక్రవారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ మన ఖమ్మంలో సరికొత్త ప్రపంచం. ఉల్లాసం ఆహ్లాదం తో కూడిన ఆటలు, మనోరంజకం వంటి వాటితో కిడ్స్ క్లబ్ ప్లే జోన్ సదుపాయాలు కల్పించడం సంతోషకరం అన్నారు. చిన్నారుల ఇంద్రధనస్సు,నేటి సమాజం లో తల్లిదండ్రులు ఇద్దరు తమ తమ పనులలో నిత్యం బిజీగా ఉంటున్నా నేపథ్యంలో సరికొత్త పిల్లల ప్రపంచమే ఖమ్మం నగరంలో కిడ్స్ క్లబ్ ప్లే జోన్ పేరుతో ఆవిష్కరించబడిందన్నారు. ఇందులో ఇండోర్ ప్లే జోన్, పార్టీ వెన్యూ, డే కేర్ తో పాటు ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. కిడ్స్ క్లబ్ ప్లే జోన్ లో టేబుల్ తో డే కేర్ ను ఒక మాసం వరకూ చిన్నారుల కోసం ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం కిడ్స్ క్లబ్ ప్లే జోన్ నిర్వాహకులు మాట్లాడుతూ వీటితోపాటు అదనంగా చిన్న చిన్న బర్త్ డే వంటి ఫంక్షన్లకు, 50 మంది లోపు వాటికి అవకాశాన్ని కల్పిస్తు న్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు ఈ సందర్భంగా శాలువను కప్పి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కిడ్స్ క్లబ్ ప్లే జోన్ నిర్వాహకులు శెట్టి రంగారావు ,ఆకుల గాంధీ, పారా నాగేశ్వరరావు, నూతక్కి విష్ణుమూర్తి ,పసుపులేటి దేవేందర్, పసుపులేటి లక్ష్మి, పొదిల రవికుమార్, పొన్నం వెంకటేశ్వర్లు, ఆర్జేసీ కృష్ణ,టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, నల్గొండ జిల్లా వాసుదేవుల వెంకట నరసయ్య, రేసిడేన్సియల్ కాలేజ్ కొండా శ్రీధర్, ఉండిల గంగాధర్, మదూరు పూర్ణ ,గట్టు మోహన్ రావు, కొత్త సీతారాములు, గొర్రె పాటి నరసింహారావు ,వెంపటి వెంకటేశ్వర్లు ,తాళ్లూరు సోమయ్య, టైనీ టా ట్స్ కరస్పాండెంట్ శెట్టి భాస్కరరావు, మారుశెట్టి వెంకటేశ్వర్లు, వల్లాల ప్రసాదరావు, బొబ్బిలి శెట్టి చంద్రమోహన్, జాబిశెట్టి శ్రీనివాసరావు, సముద్రాల శ్రీనివాసరావు, ఇమ్మడి శెట్టి సంపత్ కుమార్ ,మాటేటి వేణు, వెంపటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రరీ అదనపు షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

### లైబ్రరీ సమస్యలపై నగర మేయర్ కు మరియు స్థానిక కార్పొరేటర్ కు వినతి పత్రం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

25వ డివిజన్ మహాత్మా గాంధీ పార్క్ లో ఉన్న లైబ్రరీ అదనపు షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన నగర మేయర్ పూనకోల్లు నీరజ స్థానిక కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లతో కలిసి చేశారు . ప్రస్తుతం ఉన్న లైబ్రరీ యువతి , యువకులకు చదువుకోవడానికి సరిపోకపోవడంతో 13 లక్షలతో నిర్మిస్తున్నామని స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ తెలిపారు . ఈ కార్యక్రమంలో లైబ్రరీ స్టూడెంట్స్ , సీనియర్ సిటిజన్స్ మరియు మున్సిపాలిటీ సిబ్బంది , డివిజన్ నాయకులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా లైబ్రరీ స్టూడెంట్స్ టాయిలెట్స్ , ఏసీలు మరియు చిన్నచిన్న మరమ్మతులు చేయించాలని మేయర్ కు , కార్పొరేటర్ కు వినతిపత్రం సమర్పించారు . సానుకూలంగా స్పందించి వీళ్ళెంతవరకు మరమ్మతులు చేపిస్తామని అన్నారని తెలిపారు.

## తోటకూర వీరబాబు ను పరామర్శించిన బాణోత్ మదన్ లాల్

వైరా, కెరటం న్యూస్



వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు లో తోటకూర వీరబాబును వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ పరామర్శించారు, ఇటీవల తోటకూర వీరబాబు తోంటి వద్ద సర్జరీ చేయించుకున్న విషయం తెలుసుకున్న మాదన్ లాల్ వీర బాబు ఇంటికెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, రాచబంటి నాగేశ్వరరావు ,యంద్రతి గోపాలరావు, నల్లమోతు లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.